RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 229 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం,17 - జనవరి 2024


## కేసీఆర్ ముఖ్యమంత్రి కాకపోవడాన్ని ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు - కేటీఆర్





వాస్తవ తెలంగాణ న్యూస్ : లోక్‌సభ ఎన్నికల ముంగిట్లో తెలంగాణలో పొలిటికల్ యాక్టివిటీ మళ్లీ పదునెక్కుతోంది. బీఆర్ఎస్ గేరు మార్చింది. మొన్నటి దాక పార్లమెంట్ నియోజకవర్గాల వారీ సమీక్షలు. ఇప్పుడు జిల్లాల బాట పట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పర్యటించిన కేటీఆర్.. స్థానిక బీఆర్ ఎస్ నేతలు,కార్యకర్తలను కలిశారు. సిరిసిల్లలో నిర్వహించిన సర్పంచ్‌ల ఆత్మీయ సత్కారం కార్యక్రమంలో పాల్గొన్నారు. పదవులు వస్తాయి, పోతాయి, పదవిలో ఉన్నప్పుడు ఎంత మంచిగా పనిచేశారన్నదే ముఖ్యమంటూ కేటీఆర్ పేర్కొన్నారు. 2014 నుంచి మన రాష్ట్రానికి 82 అవార్డులు వచ్చాయనీ.. రాష్ట్రానికి 82 అవార్డులు వచ్చినందుకు గర్వపడుతున్నానని కేటీఆర్ పేర్కొన్నారు. పదవిలో ఉన్నప్పుడు అన్ని విధాలా మంచిగా పనిచేశారు కాబట్టే, ప్రజలు కెసిఆర్ ముఖ్యమంత్రి కాలేదన్నది జీర్ణించుకోలేక పోతున్నారంటూ కేటీఆర్ వ్యాఖ్యానించారు. తెలంగాణ అభివృద్ధిలో సర్పంచ్‌ల పాత్ర ఎంతో కీలకమన్నారు. సర్పంచ్ లు చాలా కష్టపడి పని చేసి ఓడిఎఫ్ ప్లస్ గా రాష్ట్రంగా మార్చినందుకు సలాం చేస్తున్నానన్నారు. పెండింగ్ బిల్లుల సమస్యపై సర్పంచ్‌ల తరుపున ప్రభుత్వంతో మాట్లాడడానికి తాము సిద్దంగా ఉన్నామనిని ధీమాను ఇచ్చారు కేటీఆర్.. పవర్‌లూమ్ వస్త్ర పరిశ్రమకు ప్రభుత్వం అండగా నిలవాలన్నారు. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే కాంగ్రెస్ సర్కార్ మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కేటీఆర్ సూచించారు.తెలంగాణ దళం.. తెలంగాణ గళం.. బీఆర్ఎస్ ఎప్పుడూ ప్రజల పక్షమేనన్నారు కేటీఆర్. బీఆర్ఎస్ కార్యకర్తలపై దాడులను సహించే ప్రసక్తే లేదన్నారు. ఇటీవల నాగర్ కర్నూల్ జిల్లా గంట్రావుపల్లిలో మాజీ జవాన్, బీఆర్ఎస్ కార్యకర్త మల్లేష్ హత్యను తీవ్రంగా ఖండించారు కేటీఆర్. అంతేకాదు గత ఆదివారం మల్లేష్ ఇంటికి వెళ్లి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. పార్టీ అండగా ఉంటుందని భరోసానిచ్చారు. కేటీఆర్ వ్యాఖ్యలపై స్పందించారు మంత్రి జూపల్లి కృష్ణారావు, కాంగ్రెస్ సీనియర్‌నేత మల్లు రవి. వ్యక్తిగత కక్షలతో జరిగిన హత్యను..రాజకీయ హత్యగా చూపే ప్రయ-త్నం చేస్తున్నారనీ.. ఆరోపించారు. కాగా.. మల్లేష్ హత్య ఘటనపై బీఆర్ఎస్ నేతలు డీజీపీకి ఫిర్యాదు చేశారు. మొన్న నాగర్ కర్నూల్ జిల్లా.. తాజాగా సిరిసిల్లలో కేటీఆర్ పర్యటనతో క్షేత్ర స్థాయిలో కార్యకర్తలకు భరోసాను ఇస్తూ.. లోకసభ ఎన్నికలకు క్యాడర్‌ను సంసిద్ధం చేసేలా బీఆర్ఆర్ ప్రణాళికలకు పదనుపెడుతోంది

# పాలసముద్రం సభలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు



వాస్తవ తెలంగాణ న్యూస్ : అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవానికి జరుగుతున్న సన్నాహకాల మధ్య, దేశమంతా ఇప్పుడు రామమయం అయిపోయిందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. మహాత్మా గాంధీ కూడా రామరాజ్యం గురించి మాట్లాడేవారని గుర్తు చేశారు. రామ్‌లల్లా దీక్షకు ముందు 11 రోజుల పాటు నిరాహార దీక్ష చేస్తున్నానని ప్రధాని మోదీ తెలిపారు. రాముడి జీవిత పరిధి, అతని స్ఫూర్తి, విశ్వాసం భక్తి పరిధిని మించినవన్నారు. రాముడు సాంఘిక జీవితంలో సుపరిపాలనకు ఒక ప్రతీక అని, అతను యావత్ దేశానికి గొప్ప ప్రేరణగా మారగలడని మోదీ విశ్వాసం వ్యక్తం చేశా-రు.ఆంధ్రప్రదేశ్ శ్రీసత్యసాయి జిల్లా గోరంట్ల మండలం పాలసముద్రంలో రూ.541 కోట్ల అంచనాలతో ఏర్పాటు చేసిన జాతీయ కస్టమ్స్, పరోక్ష పన్నులు, నార్కోటిక్స్ అకాడమీ (నాసిన్)ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్, ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, "ప్రతి ఒక్కరూ సమ-యాన్ని వృథా చేయకుండా పనులు పూర్తి చేస్తారనే నమ్మకం ఉందని, ఖర్చు తక్కువగా ఉంటుందని భగవంతుడు భరత్‌తో చెప్పాడన్నారు. గత కొన్నేళ్లుగా, మా ప్రభుత్వం ఖర్చుపై దృష్టి పెట్టిందని తెలిపారు.రామరాజ్యం మన అందరికీ ఆదర్శప్రాయం అన్న మోదీ.. రామరాజ్యం సుపరిపాలన నాలుగు స్తంభాలపై నిలిచిందని తెలిపారు. ఈ నాలుగు స్థంభాలు ఏ మాత్రం నిర్భయంగా తలలు పట్టుకుని నడవగలవు, ఎక్కడ ప్రతి పౌరుడిని సమానంగా చూస్తావో, ఎక్కడ బలహీనులకు రక్షణ ఉంటుందో, అక్కడ మతం అంటే కర్తవ్యం ప్రధానం అన్నారు. అధర్మంగా వచ్చే పదవులు అక్కర్లేదు అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. దేశంలో రామరాజ్యం నడుస్తోందని తెలిపారు. రాముడి మార్గంలో నడిస్తే దేశం భవిష్యత్తు బాగుటుందన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కీలక నిర్ణయం.. ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్‌గా వైఎస్ షర్మిల..






కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొనారు. అయితే, అంతకుముందు.. ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్న గిడుగు రుద్రరాజు కాంగ్రెస్ అధిష్టానం కీలక నిర్ణయం తీసుకుంది. ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షురాలిగా వైఎస్ షర్మిల రెడ్డిని నియమిస్తూ ఏఐసీసీ మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు కేసీ వేణుగోపాల్ అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నిర్ణయం తక్షణమే అమల్లోకి వస్తుందని పేర్కొనారు. అయితే, అంతకుముందు.. ఏపీ పీసీసీ చీఫ్ గా ఉన్న గిడుగు రుద్రరాజు సోమవారం రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను మల్లికార్జున ఖర్గేకు అందజేశారు. అయితే, గిడుగు రుద్రరాజును కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితుడిగా నియమిస్తూ కాంగ్రెస్ అధిష్టానం నిర్ణయం తీసుకుంది. పీసీసీ అధ్యక్ష పదవికి రాజీనామా చేసిన గిడుగు రుద్రరాజు.. షర్మిల కాంగ్రెస్‌లో చేరిన సమ-యంలోనే పదవీ త్యాగానికి సిద్ధమని ప్రకటించిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో గిడుగు రుద్రరాజు ఏపీ అధ్యక్షుడిగా అందించిన సేవలను అభినందిస్తూ పార్టీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగులపై దృష్టి సారించిన తెలంగాణ ప్రభుత్వం



హైదరాబాద్ ,వాస్తవ తెలంగాణ న్యూస్ : తెలంగాణ ప్రభుత్వంలో వివిధ శాఖల్లో ఉన్నత అధికారుల నుంచి వేర్వేరు స్థాయిల్లో పని చేస్తున్న ఉద్యోగులకు టెన్షన్ పట్టుకుంది. అందుకు ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం కారణం. వారంతా ప్రభుత్వ కొలువులో రిటైర్డ్ అయి తిరిగి పదవుల్లో కొనసాగుతున్న వారు. రాష్ట్రంలో వివిధ డిపార్ట్మెంట్లలో ఇప్పటికీ పనిచేస్తున్న రిటైర్డ్ ఉద్యోగుల వివరాలపై ప్రభుత్వం దృష్టి పెట్టింది. గత ప్రభుత్వ హయాంలో రీఅపాయింట్ అయి ఇంకా కాంట్రాక్టు/ఔట్ సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేస్తున్నవారి లెక్కలు తీయడం మొదలు పెట్టింది. ఇందుకోసం అన్ని డిపార్ట్మెంట్లు, విభాగాలు, కార్పొరేషన్లు, ఏజెన్సీలకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి జారీ చేసిన సర్క్యులర్ లో పేర్కొన్నారు. పూర్తి వివరాలను రేపు సాయంత్రం 5 గంటలకల్లా చేరేలా పంపించాలని సూచించారు. ఇందుకు అవస రమైన నిర్దిష్ట ఫార్మాటు కూడా జతచేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పడిన తర్వాత జరిగిన రీ- అపాయింట్ వివరాలను కూడా సమర్పించాలని సూచించారు.గత ప్రభుత్వంలో చాలా డిపార్ట్మెంట్లలో రిటైర్డ్ ఉద్యోగులు రీఅపాయింట్ మెంట్ కొనసాగుతున్నారని ఎన్నికల ప్రచారం సమయంలో కాంగ్రెస్ ఆరోపించింది. ఇలాంటివారందరినీ అధికారంలోకి వచ్చిన తర్వాత విధుల నుంచి తొలగిస్తామని చెప్పింది. ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒక టిన్నర నెల రోజులు అవుతున్న సందర్భంగా వివరాలు సేకరించడంపై దృష్టి పెట్టింది. త్వరలో వీరి ఏరివేత కోసమే ఈ వివరాలను ప్రభుత్వం తెప్పించుకుంటున్నదనే చర్చ సచివాల యంలో మొదలైంది. ప్రభుత్వ ఉద్యోగిగా రిటైర్ అయిన తర్వాత కూడా రీఅపాయింట్మెంట్ అయిన సిబ్బందికి సంబంధించిన పలు వివరాలను నిర్దిష్ట ఫార్మాట్లో తెప్పించుకుంటున్నది. ఆ ప్రకారం పదవీ విరమణ పొందినా ఇంకా సర్వీసులో ఏదో ఒక పేరుతో కొనసాగుతున్నవారిని గుర్తించే ప్రాసెస్ ను మొదలుపెట్టింది.

# 26 న ఉప్పల్ లో జరిగే క్రికెట్ మ్యాచ్ కు ఆర్మీ సిబ్బంది, ఫ్యామిలీకి ఫ్రీ ఎంట్రీ



ఉప్పల్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ): హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఏ) నిర్ణయంపై ప్రశంసలు వస్తున్నాయి. ఈ నెల 25 నుంచి 29 వరకు ఉప్పల్ స్టేడియంలో భారత్–ఇంగ్లండ్ టెస్ట్ మ్యాచ్ జరగనుంది. తెలంగాణలో విధులు నిర్వహిస్తున్న ఆర్మీ సిబ్బంది, వారి కుటుంబసభ్యులను గణతంత్ర దినోత్సవం (జనవరి 26) నాడు ఉచితంగా మ్యాచుకు అనుమతిస్తామని తెలిపింది. అలాగే 25 వేల కాంప్లిమెంటరీ పాసులను స్కూల్ పిల్లలకు ఇస్తామని, వారికి ఉచితంగా భోజనం కూడా పెడతామని పేర్కొంది.

# స్పీకర్ కు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



ఉప్పల్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ): తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను ఎమ్మెల్యే క్వార్టర్స్ లో మర్యాదపూర్వకంగా ఉప్పల్ శాసనసభ్యుడు బండారి లక్ష్మారెడ్డి కలిసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఉప్పల్ ప్రజలు సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేస్తూ సుఖ సంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నవీన్ గౌడ్ ,మహేష్ గౌడ్ , వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

### ఉప్పల్ నియోజకవర్గంలోని 10 డివిజన్ల లో

# అభివృద్ధి పనులకు అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నాం



**–ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పరమేశ్వర్ రెడ్డి**

ఉప్పల్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 10 కోట్ల నిధులు మంజూరు చేసిన నేపథ్యంలో నియోజకవర్గంలో చేపట్టే అభివృద్ధి పనులు విషయంలో అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేసున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు. అందుకు నియోజకవర్గంలోని పది డివిజన్లో అవసరమైన పనులను నాయకులనుంచి ప్రతిపాదనలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారు. డివిజన్ల వారీగా సమావేశాలను ఏర్పాటు చేసి అందుకు అవసరమైన ప్రతిపాదనలు రూపొందించాలని నాయకులకు వివరిస్తున్నట్లు ఆయన చెప్పారు. యుద్ధ ప్రాతిపదికన చేపట్టే పనుల వివరాలు తనకు అందించాలని కోరినట్లు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలో చేపట్టాల్సిన చూశారా పండ్ల విషయమై ఆయా సర్కిల్లో ఇంజనీర్లను ప్రణాళికలను రూపొందించాలని కోరినట్లు చెప్పారు. ముఖ్యమంత్రి మంజూరు చేసే పది కోట్ల నిధులు నియోజకవర్గ ఇన్ చార్జి ఆమోదం మేరకే అభివృద్ధి పనులు కొనసాగుతాయని పరమేశ్వర్ రెడ్డి వెల్లడించారు.

# అభిసాయి దత్తా ఆశ్రమ చిన్నారులకు గాలి పటాలు పంపిణీ చేసిన చిలుగూరి శ్రీకాంత్





ఉప్పల్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ):సంక్రాంతి పర్వదినాన్ని పురస్కించుకుని ఉప్పల్ లోని పంగా స్వరూప్ రెడ్డి కాలనీలోగల అభిసాయి దత్తా ఆశ్రమ చిన్నారులకు బీ.ఆర్.ఎస్. పార్టీ ఉప్పల్ డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు చిలుగూరి శ్రీకాంత్ సోమవారం గాలి పటాలు ( పతంగులు), దారం, చేరాక్ లను పంపిణీ చేశారు. గాలి పటాలు స్వీకరించిన చిన్నారులు అమిత ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ సంద్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ నా అనేవారు లేని పిల్లల్లో అన్నదాన్ని చూడటం మనకు మరింత ఆనందాన్ని ఇస్తుందని తెలిపారు.

# ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు





ఉప్పల్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ): సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని ఉప్పల్ పోలీస్ స్టేషన్ లో మహిళా సిబ్బంది పోలీస్ స్టేషన్ ఆవరణలో ఉత్సాహంతో ముగ్గులు వేసి సంబరాలు జరుపుకున్నారు. పోట పోటీగా సిబ్బంది ముగ్గులు వేసి అందరినీ అలరింపజేశారు. ముగ్గులను మల్కాజ్ గిరి ఏసిపి సిహెచ్. చంద్రశేఖర్ పిలికించి మహిళా సిబ్బందిని అభినందించారు. పోలీస్ స్టేషన్ కు వచ్చే వారిని మహిళా సిబ్బంది వేసిన ముగ్గులు అలరించాయి. ఈ సందర్భంగా మల్కాజ్గిరి ఏసిపి చంద్రశేఖర్ మాట్లాడుతూ మన పండుగలు సంస్కృతి సంప్రదాయాలకు దర్పణం పడతాయని పేర్కొన్నారు. మహిళా సిబ్బంది పండుగ రోజు కూడా డ్యూటీలు ఉండడం వల్ల పండగ దూరం కావద్దని ఉద్దేశంతో మహిళ సిబ్బంది రంగవల్లు వేసినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సీఐ మన్మధరావు, ఎస్సైలు శంకర్, మధుసూదన్, నెహ్రూ, రమేష్ లతోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

# నేర్ధం బాలయ్య భాగ్యలక్ష్మి సేవా సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా పతంగుల సంబరాలు







**–నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో**

**చిలుకా నగర్, జనవరి 16 ( వాస్తవ తెలంగాణ ):** నేర్ధం బాలయ్య, భాగ్యలక్ష్మి సేవా సంస్థ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి నేర్ధం భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా పతంగుల సంబరాలు జరుపుకున్నారు. ఈ పండుగ కార్యక్రమంలో మాజీ ఎంపీ చాడ సురేష్ రెడ్డి, బోడుప్పల్ కార్పొరేటర్ సీసా వెంకటేష్ గౌడ్, సికింద్రాబాద్ కంటెస్టెంట్ ఎమ్మెల్యే మేకల సారంగపాణి, నేర్ధం భాస్కర్ గౌడ్ చిన్ననాటి స్కూల్ మిత్రులు మహేష్ , వెంకటేష్ , శ్రీధర్ రెడ్డి , విజయబాబు , శ్రీనివాస్ , అజయ్ కుమార్ , మురళి , కొల రవికుమార్ గౌడ్, చెరుకు మహేష్ తదితరులు పాల్గొని పతంగులను అంబరాన్ని అంటే సంబరంతో గాలిపటాలను ఎగురవేస్తూ పండుగ జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్త సంవత్సరం ప్రతి ఇంట్లో 2014 సిరిసంపదలతో సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో శ్రీ కలిగి వెంకటేశ్వర స్వామి ఆశీస్సులు అందరిపై ఉండాలి కోరుకున్నారు.

# సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ నుండి సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా లో చేరికలు.




సూర్యాపేట,జనవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) : కష్టజీవుల కుడి భుజం కమ్యూనిస్టులని, అందుకే విప్లవ శక్తులు,వ్యక్తులు ఐక్యత కావాలని సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. న్యూడెమోక్రసీ నుండి ముఖ్య నాయకులు సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా లో చేరిన సందర్భంగా ఈ రోజు సూర్యాపేట జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ విక్రమ్ భవన్ దగ్గర సిపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి కామ్రేడ్ కొత్తపల్లి శివ కుమార్ అద్యక్షతన సభ నిర్వహించడం జరిగింది.పార్టీలో చేరిన కారింగుల వెంకన్న, ఎస్కే.సయ్యద్, కొర్వి పాపయ్య, వీరబోయిన రమేష్, చిత్తలూరు లింగయ్య, కారింగుల సైదులు కి పార్టీ రాష్ట్ర కార్యదర్శి పోటు రంగారావు, మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రంగారావు,గుమ్మడి నర్సయ్య మాట్లాడుతు 1984న పార్టీలో సంభవించిన సంక్షోభం విప్లవోద్యమానికి అనేక నష్టాలను కలిగించిందని, ఆ తర్వాత క్రమంలో విప్లవ సంస్థలు అనేక చీలిక,పీలికలుగా విడిపోయిందని అన్నారు. దీంతో విప్లవోద్యమం అనేక సంక్షోబాలను ఎదుర్కొందన్నారు. ప్రజలు పోరాటాలకు సిద్ధంగా ఉన్న కాని నాయకత్వం లేదని,అందుకే ప్రజా పోరాటాలు వెనుక పట్టు పట్టాయని అన్నారు.సైద్ధాంతికంగా విడిపోయిన విప్లవకారులు ఏకమైతెనే ప్రజా పోరాటాలకు పునర్జీవం లభిస్తుందన్నారు. అందుకని విప్లవ శక్తులు,వ్యక్తులు ఐక్యత కావాల్సిన అవసరం ఉందన్నారు. విప్లవకారులు గతంలో జరిపిన లోపాలను సవరించుకొని ఐక్యత పోరాటాలు చేయాలన్నారు.అందుకే దేశంలో మూడు విప్లవ పార్టీలు ఐక్యత మహాసభలు ఖమ్మం జిల్లా కేంద్రంలో మార్చి 3,4,5న జరుపుతున్నామని అన్నారు. ఇదే సమయంలో న్యూడెమోక్రసీ నుండి ముఖ్యమైన కామ్రేడ్స్ సీపీఐ(ఎం.ఎల్) ప్రజాపంథా లోకి రావడాన్ని స్వాగతిస్తున్నామని, అభినందిస్తున్నామని తెలిపారు. పార్టీలో చేరిన కారింగుల వెంకన్న మాట్లాడుతు పార్టీ విధి విధానాలు, జిల్లాలో పార్టీ చేస్తున్న ప్రజా పోరాటాలకు ఆకర్షితులమై పార్టీలో చేరమన్నారు.అందరం కలిసి ప్రజా ఉద్యమాలను ఉదృతం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు గోకినపల్లి వేంకటేశ్వర రావు, పిఓడబ్ల్యు జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రేణుక, పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ జిల్లా నాయకులు పేర్ల నాగయ్య, అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య జిల్లా కన్వీనర్ గొడ్డలి నర్సయ్య, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేర్పుల లక్ష్మయ్య, భూక్యా రాంజీ,పార్టీ హుజూర్ నగర్ వాసా పల్లయ్య,పిఓడబ్ల్యు జిల్లా అధ్యక్షులు మారసాని చంద్రకళ, ఆటో యూనియన్ జిల్లా కన్వీనర్ గోగుల వీరబాబు,రేణుక,జయమ్మ, కర్ణకార్, పర్శురం, నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర

**వేంకటేశ్వర స్వామి ని దర్శించుకున్న ఎమ్మెల్యే మల్లారెడ్డి**

మేడ్చల్ జిల్లా (వాస్తవ తెలంగాణ): మేడ్చల్ మండలం రాజ బొల్లారం గ్రామపంచాయతీ ఘనపూర్ పరిధిలోని శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర ఘనంగా జరిగింది. జాతర మహోత్సవాల్లో భాగంగా వేంకటేశ్వర స్వామి ని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సంక్రాంతి పండుగ సందర్భంగా క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతర మహోత్సవాలు ఘనంగా నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు. కనుమ పండుగ రోజు జరిగే జాతర మహోత్సవానికి మేడ్చల్ జిల్లా నుండే కాకుండా పక్క జిల్లాల నుండి కూడా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకోవడం జరుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దయానంద్ యాదవ్, ప్రధాన కార్యదర్శి సుదర్శన్, నాయకులు మద్దుల శ్రీనివాస్



రెడ్డి, రవి నాయక్,మహేష్, విఠల్ రెడ్డి, బిక్షపతి, నారాయణ, భాస్కర్, వెంకటేష్, హరికంత్, శ్రీకాంత్, కృష్ణ,బారి సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఆలేటి ఎల్లమ్మకు బోనం సమర్పించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి





పాలకుర్తి జనవరి 16(వాస్తవ తెలంగాణ): జనగామ జిల్లా పాలకుర్తి మండలం బొమ్మెర గ్రామంలోని, కోరిన కోరికలు తీర్చే ఆలేటి ఎల్లమ్మ తల్లి జాతర సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు ఎల్లమ్మ తల్లికి బోనాలు సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గం ప్రజలు ఆయురారోగ్యాలతో పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని తల్లిని కోరుకోవడం జరిగింది. ఎమ్మెల్యే వెంటా కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ మండలాధ్యక్షుడు గిరగాని కుమార్ గౌడ్,బొమ్మెర సర్పంచ్ నాగభూషణం కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గురుకులలో 5వ తరగతి ప్రవేశానికి తేదీ పొడిగింపు

పాలకుర్తి,జనవరి16(నమస్తే, హైదరాబాద్):తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ బీసీ, ఎస్సీ, ఎస్టీ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతిలో ప్రవేశమునకై 2024-25 విద్యా సంవత్సరానికి ఉమ్మడి ప్రవేశ పరీక్ష ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు అభివృద్ధి చెందిన ఇతర వర్గాల పిల్లలతో సమానంగా నాణ్యమైన విద్యను అందిస్తూ వారిలో సహజ సిద్ధమైన నైపుణ్యాలను వెలికితీస్తూ ఆ విద్యార్థులను 21వ శతాబ్దపు సవాళ్ళను ధీటుగా ఎదురుకోవడానికి సిద్ధం చేస్తుంది. ఈ లక్ష్యంతో ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకుల పాఠశాలలను సంక్షేమ శాఖల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా నెలకొల్పింది. ఇంగ్లీష్ మీడియంలో విజయవంతంగా నడుస్తున్నవి. అప్లికేషన్ చివరి తేదీ జనవరి నెల 20 వరకు పొడిగించిండం జరిగినదని అనుముల లక్ష్మీ తెలియజేశారు.

# నకిరేకంటి నర్సింహ్మాకు సిపియం ఘన నివాళి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :వెల్లంకి గ్రామంలో సిపియం సానుభూతిపరుడు నకిరేకంటి నర్సింహ్మా మృతి చెందగా సిపియం మండల కమిటి ఆద్వర్యంలో పులమాల వేసి వేసి జోహార్లు అర్పించడం జరిగింది. సిపియం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి మృతి చెందిన నర్సింహ కుటుంబాన్ని పరామర్శించి సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపియం జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య,మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం,వనం ఉపేందర్,మాజీ సర్పంచ్ కూరేళ్ళ నర్సింహచారి,యంపిటిసి ఎర్రోళ్ళ లక్ష్మమ్మ,గౌరిగె సోములు,శాఖ కార్యదర్శి ఆవనగంటి నగేష్,ఎర్రోళ్ళ నర్సింహ,కర్రె బాలయ్య,ఆవనగంటి స్వామి తదితరులు పాల్గొన్నారు.



# ఇస్లాంపూర్ దేవాలయాన్ని పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్న భక్తులు ప్రజా ప్రతినిధులు

**మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక పూజలు**





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వయంభు శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. సోమవారం రోజున బండ్లు ఊరేగింపు, కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు రాజకీయ పుర ప్రముఖులు పాల్గొని రాములోరి ఆశీస్సులు పొందారు. మరునాడు జాతర ఉత్సవాలు, మూడవ రోజు మల్లన గొల్లవారి ఒగ్గు కథలు ఘనంగా జరుగుతాయి. ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు వీరి ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో బంగంగా మంగళవారం రోజున దుబ్బాక మజి ఎమ్మెల్యే రఘునందన్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారితో,తదితరులు పాల్గొన్నారు.మెదక్ జిల్లాలోని విశిష్ట దేవాలయంగా పేరు ప్రఖ్యాతలు పొందిన రామప్ప దేవాలయం దీనికి మరో పేరు శ్రీ రామలింగేశ్వర దేవాలయంగా మారుపేరుగా ప్రతి సంవత్సరం చుట్టూ ఆరు మండలాల ప్రజలు ఈ జాతరలో పాల్గొని ఉత్సవాలను తిలకిస్తూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులను పొందుతారు. ముఖ్యంగా ఈ జాతర ఉత్సవాలు రామాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్, పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సలకా ఆత్రేయ శర్మ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రెండవ దేవస్థానం ఎంతో విశిష్ట కలిగిన దేవస్థానం ఎంతో ప్రచిన్యం కలిగిందని ఇక్కడికి ఏటా కొన్ని వేల మంది భక్తులు ఇక్కడికి ప్రతి ఏటా వచ్చి దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు, ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తూప్రాన్ మండల ఎస్సై శివానందం తెలిపారు

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ కలయిక

జనవరి 16 కూసుమంచి వాస్తవ తెలంగాణ:పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం 1990బి1991 బ్యాచ్ :బీరోలు గ్రామంలో ఉన్నత పాఠశాలలో 1990బి1991 బ్యాచ్ విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన విద్యార్థులు మంగళవారం బీరోలు పాఠశాల ఆవరణంలో ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆ రోజుల్లో జ్ఞాపకాలను ఒకరికొకరు చెప్పుకుంటూ ఆనందాన్ని వ్యక్తం చేశారు, చాలా రోజుల తర్వాత అందరూ ఒక దగ్గర మరల చదువుకున్న స్కూల్లో కలుసుకోవడం, చాలా ఆనందంగా ఉందని అన్నారు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బీరోలు లో చదువుకోవడం చాలా ఆనందం కలిగించిన అన్నారు, ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిదులుగా పాల్గోన్న ఉపాధ్యాయులు కామేశ్వర్రావు, బ్రహ్మం, ప్రభాకర్ రెడ్డి. గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ సత్యనారాయణ విద్యార్థులు. కె. ఔనయ కే. భుజంగరరెడ్డి బి. అనిల్ కుమార్ డి. భాస్కర్, పి. రామస్వామి ఏ.



కోటయ్య బి. సీతారాములు రాజరత్నం విద్యార్థిని . ఎం. ఆరావణి వై. వనిత బి. పాపమ్మ.జి. లక్ష్మి, ఎం. ర జిత తదితరులు పాల్గొన్నారు

# వైభవో పేతం గా శ్రీ గోదా రంగనాదులకళ్యాణం

## శ్రీ వేదాంత భజన మందిరం లో ఘనంగా కళ్యాణ మహోత్సవం

సూర్యాపేట,జనవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) :గత నెల రోజులుగా జరుగుతున్న ధనుర్మాస మహోత్సవాల్లో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ వేదాంత భజన మందిర ప్రాంగణంలో శ్రీ గోదా రంగనాధుల కల్యాణ మహోత్సవమును కన్నుల పండుగగా నిర్వహించారు. దేవాలయ అర్చకులు ధరూరి సింగరాచార్యులు ఆధ్వర్యంలో ధరూరి రాఘవచార్యుల చేతుల మీదుగా శాస్త్రోతము గా ఆసాంతం కన్నుల పండుగగా నిర్వహించారు. గోదా రంగనాదుల కళ్యాణోత్సవాన్ని పంచరాత్ర ఆగమశాస్త్ర రీతిలో వేదమంత్రాలు, మంగళ వాయిద్యాల నడుమ వైభవంగా నిర్వహించారు. వివిధ రకాల పుష్పాలు, పట్టు వస్త్రాలు, బంగారు ఆభరణాలతో దివ్య మనోహరంగా అలంకరింపజేసిన గోదాదేవి రంగనాథులను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంపై ఆసీనులను చేశారు. స్వస్తివాచనం, విశ్వక్సేన పూజతో కళ్యాణ తంతు నిర్వహించి గోదాదేవి మెడలో రంగనాదుల స్వామి మంగళసూత్ర ధారణ చేసిన ఘట్టాన్ని ఎంత వైభవంగా నిర్వహించారు.ఈ కళ్యాణ మహోత్సవములో పెద్ద ఎత్తున దంపతులు, భక్తులు పాల్గొని వేడుకలను తిలకించారు. అమ్మ ,స్వామి వార్లకు తలంబ్రాలు వడి బియ్యం పోశారు. మంగళ



హారతులు పట్టి అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు.అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు తది ఆరాధన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మందిర అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటేశ్వరరావు నకరికంటి రాజశేఖర్ కోశాధికారి సోమ అశోక్ మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు వెంపటి సురేష్, పులిగిల్ల అర్జునుగుప్త, వీరవెల్లి రామమూర్తి, సోమ సుమన్ , షీలా శంకర్, కుక్కడపు శ్రీనివాస్, కొత్తూరు రాజు, 8వరగాని వెంకటేశ్వర్లు, ధరూరి గోదాదేవి, రాచర్ల హైమావతి, నకరికంటి హేమలత, సోమ శోభ, కొత్తూరు స్వాతి,భక్తులు అధిక

# సంవత్సరంలో 5 అవార్డులు అందుకొని రికార్డు సృష్టించిన ఆర్యవైశ్య ముద్దుబిడ్డ డా. కొల్లూరి.

(వాస్తవ తెలంగాణ ) పెడన :పెడన పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు, అఖిల భారత ఆర్యవైశ్యుల పరిరక్షణ సమితి, కొల్లూరి చారిటబుల్ ట్రస్ట్



(కెసిటి) వ్యవస్థాపకులు కొల్లూరి సత్యనారాయణ (చిన్నా) 2022 నుండి 2023 సంవత్సర కాలంలో సేవా రంగంలో ఐదు అవార్డులు అందుకొని ఈ ప్రాంతంలో రికార్డు సృష్టించారు. ఆర్కే కళా సాంస్కృతిక ఫౌండేషన్, హైదరాబాద్ వారిచే ఎంపికైన భారతదేశ ప్రజల స్వేచ్ఛ స్వాతంత్రం కొరకు అసువులు బాసిన జాతిపిత మహాత్మా గాంధీ జాతీయ సేవా పురస్కారం, జీవిత సాఫల్య పురస్కారం, యూనివర్సల్ డెవలప్మెంట్ కౌన్సిల్ (యు డి సి) అండర్ నీతి అయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే ఎంపికైన గౌరవ డాక్టరేట్ అవార్డు, విశాఖరత్న స్వచ్ఛంద సేవా సంస్థ, విశాఖపట్నం వారిచే ఎంపికైన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జాతీయ సేవా రత్న పురస్కారం, పేదల పెన్నిధి మదర్ థెరిస్సా జాతీయ సేవ రత్న పురస్కారం ఇలా ఒకదానికి మించిన




మరొకటి ఐదు గొప్ప అవార్డులు అందుకున్న డా. కొల్లూరి ఆంధ్రప్రదేశ్ లోని ఆర్యవైశ్య సామాజిక వర్గంలో ఏకైక వ్యక్తి కావడం ఎంతో గర్వించదగ్గ విషయం. గత నాలుగు దశాబ్దాలుగా పెడన పట్టణ పరిసర ప్రాంత పేద ప్రజలకు తన సొంత నిధులతో పట్టభద్రులైన డాక్టర్స్ చే అనేక ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి ఎనలేని సేవలను అందించడంతోపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించి అందరి ప్రశంసలను అందుకున్న డా. కొల్లూరి ఒక సామాన్య మధ్య తరగతి కుటుంబం కావడం విశేషం. డా. కొల్లూరి ఆశయాలు ఎందరికో ఆదర్శం కావాలని ఆశిద్దాం

## బట్రాజుల కుల సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి

# ఉత్తమ్ మీ సంఘం అభివృద్ధికి చేయూతను అందిస్తా

సూర్యాపేట జిల్లా, జనవరి 16 (వాస్తవ తెలంగాణ న్యూస్) : నూతన సంవత్సర సూర్యాపేట జిల్లా బట్రాజుల కుల సంఘం క్యాలెండర్ ను రాష్ట్ర నీటిపారుదల మరియు పౌరసరఫరా మంత్రివర్యులు నల్లమాద కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి క్యాంప్ కార్యాలయంలో బట్రాజుల కుల సంఘం క్యాలెండర్ ను ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సంఘం అభివృద్ధికి నా వంతు చేయూతను అందిసామన్నారు త్వరలోనే మీరు నిర్వహించబోయే మొదటి వార్షికోత్సవ కార్యక్రమానికి కూడా హాజరవుతానని ఆయన హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు విలాస కవి రామరాజు రాష్ట్ర కార్యదర్శి బహటం శ్రీనివాసరాజు జిల్లా అధ్యక్షులు బొల్లేపల్లి రఘురామరాజు ఉపాధ్యక్షులు సరికొండ రామలింగరాజు మందపాటి శ్రీరామరాజు తంగేళ్ల



శైలజ సూర్యాపేట డివిజన్ కన్వీనర్ బొల్లేపల్లి భాస్కర్ రాజు,జిల్లా యువజన అధ్యక్షులు ప్రతి కంఠం రఘురామరాజు కార్యదర్శులు సరికొండ నాగరాజు కూరపాటి వేణుగోపాల కృష్ణంరాజు దేనుమకొండ రామరాజు సింగం రామరాజు నందూరి సత్యనారాయణరాజు సరికొండ గణపతి రాజు గుండా బట్టు హెమంబర్ రాజు మహేశ్వర రాజు సరికొండ చంద్రశేఖర్ రాజు వెంకట్ రాజు తదితరులు పాల్గొన్నారు

# గోదావరిఖని యునైటెడ్ చర్చ్ పాస్టర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరిఖని లో స్థానిక జిఎం కాలనీ ఏ ఫ త చర్చ్ యునైటెడ్ చర్చ్ పాస్టర్స్ అసోసియేషన్ సమావేశం జరిగినది అనంతరం ఈ సమావేశంలో క్రొత్త కమిటీని ఎన్నుకోవడం జరిగింది ప్రెసిడెంట్ పాస్టర్ యు తిమోతి పాల్ వైస్ ప్రెసిడెంట్ బి సాత్విక్ జనరల్ సెక్రటరీ డి నిరీక్షన్ రావు జెంట్ సెక్రటరీ నవీన్ ట్రెజరర్ ప్రభాకర్ ఎగ్జిక్యూటివ్ నెంబర్స్ మోజస్ అబ్రహం జోసెఫ్ జాన్సన్ .ఈ సమావేశంలో అధ్యక్షులు మాట్లాడుతూ అసోసియేషన్ అభివృద్ధి కొరకు పాటుపడతానని మరియు క్రైస్తవ సమాజాన్ని కూడా అభివృద్ధి బాటలో నడిపిస్తానని తెలియజేశారు సమావేశంలో చాలామంది పాస్టర్స్ అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సింగరేణిలో పదవీ విరమణ చేసిన రిటైర్డ్ కార్మికుల సమస్యలను పట్టించుకోర

## ఐ కృష్ణ డిమాండ్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:యూనియన్ ఆర్ జి వన్ ఆఫీస్ బేరర్స్ సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న యూనియన్ ప్రధాన కార్యదర్శి ఐ కృష్ణ మాట్లాడుతూ. సింగరేణిలో 35 నుండి 45 సంవత్సరాలు కష్టపడి సంస్థ పురోభివృద్ధికి తోడ్పడి పదవీ విరమణ పొందిన కార్మికులకు ఇప్పటివరకు లాభాల వాటా లాభాల బోనస్ 11వ వేతన ఒప్పందం ఏరియాస్ చెల్లించటలో సింగరేణి యాజమాన్యం పక్షపాత ధోరణి ఆలంబిస్తుందని రిటైర్డ్ కార్మికులంతా ఆందోళనలో ఉన్నారని వారిని సింగరేణి యాజమాన్యం వెంటనే ఆదుకోవాలని నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన సింగరేణి చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ బలరాం నాయక్ కి విజ్ఞప్తి చేశారు రిటైర్డ్ కార్మికులను చిన్నచూపు చూస్తూ వారికి మన సంస్థకు సంబంధం లేదన్నట్లుగా వ్యవహరిస్తున్న తీరు సరి అయింది కాదని అనేకసార్లు కంపెనీ దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్లామని అయినప్పటికీ కూడా



ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని కృష్ణ అన్నారు రిటైర్డ్ కార్మికులంతా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో కామ్రేడ్స్ ఈ నరేష్ మల్లేష్ బాబు సాంబయ్య చంద్రయ్య రవి యూసఫ్ పాల్గొన్నారు

# బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా మామిడి రాజేష్ నియామకం

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:బీజేపీ పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి గా రామగుండం నియోజకవర్గం గోదావరిఖని కి చెందిన మామిడి రాజేష్ నియమితులయ్యారు కేంద్ర ప్రభుత్వ పథకాలు భారత ప్రధాని చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజల్లోకి తీసుకు వెళుతూ ఇటీవల కాలంలో రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు వివిధ కమిటీలకు రామగుండం నియోజకవర్గం కోఆర్డినేటర్ గా వ్యవహరిస్తున్నాను మొన్న జరిగిన తెలంగాణ రాష్ట్రం శాసనసభ ఎన్నికలకు రామగుండం నియోజకవర్గం బీజేపీ ఎన్నికల మేనేజ్మెంట్ కమిటీకి సహ ఇంచార్గ్ గా వ్యవహరించాను నా నియామకానికి కృషి చేసిన బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి కి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ కి బీజేపీ జిల్లా అధ్యక్షులు రావుల రాజేందర్ కి దళిత మోర్చా జాతీయ కార్యదర్శి యస్.కుమార్ కి బీజేపీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు వడ్డేపల్లి రాంచందర్,శిలారపు పర్వతాలు కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను



# పెద్దపల్లి పార్లమెంటరీ బరిలో మిట్టపల్లి

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:విభిన్న రీతిలో జరిగిన అసెంబ్లీ ఎన్నికలు మరియు వాటి ఫలితాల దృష్టిలో పెట్టుకొని రానున్న పార్లమెంట్ ఎన్నకల్లో అన్ని ప్రముఖ పార్టీలు కొత్త వ్యూహాలతో,కొత్త అభ్యర్థులతో ముందుకు వెళ్తున్నాయి అని తెలుస్తుంది.అలాగే పెద్దపల్లి పార్లమెంటరీ నియోజకవర్గ బీజేపీ అభ్యర్థిని కూడా కొత్త అభ్యర్థిని పరిశీలిస్తుందని ఊహాగానాలు వినిపిస్తున్నాయి.పెద్దపల్లి జిల్లాకి చెందిన ప్రముఖ ఐఏఎస్ అధికారి మార్గదర్శకంలో నడుస్తున్న ఆలయ ఫౌండేషన్ డెప్యూటీ సీఈవో మిట్టపల్లి రాజేంద్ర కుమార్ పేరు పరిశీలనలో ఉంది అని విశ్వసనీయ సమాచారం.ఉమ్మడి కరీంనగర్,ఆదిలాబాద్,వరంగల్ మరియు నిజామాబాద్ జిల్లాలో విద్య,వైద్య మరియు ఉపాధి రంగాల్లో వారు చేసిన సేవలు అమోఘం. ఎస్సీ మాదిగ సామాజిక వర్గం కావడం, విద్యావంతుడు ,ఉపాధ్యాయుడుగా పని చేసిన అనుభవం మరియు స్థానికంగా గోదావరిఖని వాసి అవ్వడం,అనునిత్యం ప్రజల్లో ఉండడం అనేక సేవా కార్యక్రమాలు చేపట్టడం మిట్టపల్లి రాజేంద్ర కుమార్ కి కలిసి వచ్చే



అవకాశం అని వినికిడి.మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల కోసం కూడా బీజేపీ కోసం పని చేశారు అని తెలుస్తుంది.ఏది ఏమైనా అభ్యర్థి ఎవరు అనేది పార్టీ పరిశీలనలో ఉంది,అధికారికంగా ప్రకటించే వరకు వేచి చూడాల్సిందే.

# రామగుండం నియోజకవర్గం అభివృద్ధి కొరకై జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గ లో మున్సిపల్ కార్పొరేషన్,అంతర్గాం మండలం, పాలకుర్తి మండల ప్రాంత ల అభివృద్ధి కొరకై పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ని రామగుండం నియోజకవర్గ ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ మర్యాదపూర్వకంగా కలిసి వారిని శాలువాతో సన్మానించి పలు సమస్యలపై చర్చించినారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్స్, మండల అధ్యక్షులు, ఎంపిటిసిలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# రోజురోజుకు పడిపోతున్న తెల్ల బంగారం ధరలు

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్:ఉమ్మడి సంగారెడ్డి జిల్లాలో తెల్ల బంగారం అని పిలుచుకునే పత్తిని పండిస్తున్న వారికి పంట చేతికొచ్చేటప్పుడు మురిపించే ధర పడిపోతున్నది. వాస్తవానికి మూడు నెలల కిందట మార్కెట్లో క్వింటాలు ధర. రూ 7300 పలికింది. రోజు-రోజుకు తగ్గుముఖం పట్టింది. సరాసరి రూ 6800 నమోదు చేసిన ప్రభుత్వం పత్తికి క్వింటాలుకు. రూ 7020 మద్దతు ధర ప్రకటించిన బహిరంగ మార్కెట్లో ఆ ధర దక్కడం లేదు. పత్తి పండిస్తున్న రైతులు పత్తి పెట్టినది సరాసరి అవడంతో అమ్ముకోవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. ఇక్కడ దర్గా పక్కన పోవడంతో కొనుగోలు చేస్తున్న మధ్యవర్తలు మహారాష్ట్ర. గుజరాత్. రాజస్థాన్లో నుంచి. వ్యాపారవేత్తలను పంపించి లాభం పొందుతున్నారు రైతులకు మాత్రం ఏమి మిగులుబాటు లేదని రైతులు వాపోతున్నారు.



# సంగారెడ్డి పతంగి ఎగరేసిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ : టీ మాణిక్యం సంగారెడ్డి మండలంలోని పలు ప్రాంతాలలో సంక్రాంతి సంబరాల్లో పతంగులు ఎగురవేయడం సహజం. కానీ సంగారెడ్డి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే చింత ప్రభాకర్ పతంగులు ఎగరవేశారు. కార్యకర్తలతో ఉత్సాహంగా ఉంటూ సందడి చేశారు. పార్టీ నాయకులు కార్యకర్తలకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు ఈ కార్యక్రమంలో సి డి సి చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి పట్టణ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి కలెక్టర్ వల్లూరు క్రాంతి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్. టి మాణిక్యం:పెండింగ్లో ఉన్నటువంటి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి అధికారులను ఆదేశించారు. మంగళవారం సంగారెడ్డి లోని క్యాంపు కార్యాలయంలో ఆమె వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో ఎక్కడెక్కడ ఏ పనులు పురోగతిలో ఉన్నాయని ఆర తీశారు. అసంపూర్తిగా ఉన్న పనులను తరగతుల పూర్తి చేయాలని ఇంజనీరింగ్ శాఖ అధికారులకు సూచించారు



# సమ్మక్క సారలమ్మ జాతరలో ఏర్పాట్ల పనులను పరిశీలిస్తున్న సింగరేణి సంస్థ

వాస్తవ తెలంగాణ రామగుండం న్యూస్:గోదావరినది పరివాహక ప్రాంతం నందు జరుగు శ్రీ సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్ల పనుల గురించి సింగరేణి సంస్థ ద్వారా భక్తుల సౌకర్యార్థం చేపట్టుచున్న పలు పనులను మరియు ర్యాపిడ్ గ్రావిటి ఫిల్టర్ స్థలం భూమి పూజ ఏర్పట్ల కోసం ఆర్.జి.1 ఏరియా జియం చింతల శ్రీనివాసు అధికారులతోకలిసి పరిశీలించటం జరిగింది . ఈ సందర్భంగా జియం మాట్లడుతూ సింగరేణి సంస్థ ఆర్జీ-1 ఏరియా సహకారముతో భక్తుల సౌకర్యార్థం శ్రీసమ్మక్క సారలమ్మ జాతర ప్రాంగణంలో భక్తులకు త్రాగునీటి సౌకర్యం, అమ్మ వార్ల దర్శనానికి వెళ్ళు భక్తులకు ప్రత్యేక బ్యారికేడ్స్, విద్యుత్తు సౌకర్యం, స్నాన గట్టాలు మరియు పరిసర ఆలయ ప్రాంగణమంతయు లైటింగ్ తదితర ఏర్పాట్ల కోసం సంబందిత అధికారులతో పర్యవేక్షించారు. కావున భక్తులకు ఇవే కాకుండా గోదావరి నదిలో నీరు నిండుగా ఉండటం వలన జాతర జరుగు సమయంలో అవాంచనీయ సంఘటనలు జరుగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని, భక్తులకు కనీస అవసరములు కల్పించాలని తాత్కలిక



మౌళిక వసతులు కల్పించి త్వరితగతిన కెటాయించిన పనులను పూర్తి చేయలని సంబధిత అధికారులకు తెలిపారు ఈ కార్యక్రమంలో ఎన్విరాన్ మెంట్ అధికారి ఆంజనేయ ప్రసాద్, డిజిఎం సివిల్ నాగేశ్వర్ రావు, డి.వై.ఎస్పి వసంత్ కుమార్, ఈఈ కోటేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఇస్లాంపూర్ దేవాలయాన్ని పెద్ద సంఖ్యలో దర్శించుకుంటున్న భక్తులు ప్రజా ప్రతినిధులు

## మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు ప్రత్యేక పూజలు





తూప్రాన్ వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి నవీన్ : మెదక్ జిల్లా తూప్రాన్ మండలంలోని ఇస్లాంపూర్ గ్రామంలో ప్రతిష్టాత్మకంగా ప్రతి సంవత్సరం నిర్వహించే స్వయంభు శ్రీ శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయ ఉత్సవాలు ఘనంగా జరుపుకోవడం ఆనవాయితీ. సోమవారం రోజున బండ్లు ఊరేగింపు, కార్యక్రమం దిగ్విజయంగా నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలకు రాజకీయ పుర ప్రముఖులు పాల్గొని రాములోరి ఆశీస్సులు పొందారు. మరునాడు జాతర ఉత్సవాలు, మూడవ రోజు మల్లన గొల్లవారి ఒగ్గు కథలు ఘనంగా జరుగుతాయి. ఇస్లాంపూర్ గ్రామ సర్పంచ్, పాలకవర్గం సభ్యులు మరియు ఆలయ కమిటీ సభ్యులు వీరి ఆధ్వర్యంలో జాతర ఉత్సవాలు జరుగుతున్నాయి. అందులో బంగంగా మంగళవారం రోజున దుబ్బాక మజి ఎమ్మెల్యే రఘునందన్ రావు దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు, వారితో,తదితరులు పాల్గొన్నారు, మెదక్ జిల్లాలోని విశిష్ట దేవాలయంగా పేరు ప్రఖ్యాతలు పొందిన రామప్ప దేవాలయం దీనికి మరో పేరు శ్రీ రామలింగేశ్వర దేవాలయంగా మారుపేరుగా ప్రతి సంవత్సరం చుట్టూ ఆరు మండలాల ప్రజలు ఈ జాతరలో పాల్గొని ఉత్సవాలను తిలకిస్తూ రామలింగేశ్వర స్వామి ఆశీస్సులను పొందుతారు. ముఖ్యంగా ఈ జాతర ఉత్సవాలు రామాలయ కమిటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ సుకన్య రమేష్, పాలకవర్గం సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సలకా ఆత్రేయ శర్మ మాట్లాడుతూ మెదక్ జిల్లాలో రెండవ దేవస్థానం ఎంతో విశిష్ట కలిగిన దేవస్థానం ఎంతో ప్రచిన్యం కలిగిందని ఇక్కడికి ఏటా కొన్ని వేల మంది భక్తులు ఇక్కడికి ప్రతి ఏటా వచ్చి దర్శించుకోవడం జరుగుతుందని తెలిపారు.

# సంక్రాంతి వచ్చింది ఏంటి సంబరాలు.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లాలో తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ వచ్చిందంటే సంబరాలు అంబరాన్ని అంటుతున్నాయి. నగరాలు పట్టణాల నుంచి పల్లెలకు వెళ్లి చాలామంది అన్నదమ్ములు అక్క చెల్లెలు కలిసి సంక్రాంతి వేడుకల్లో సంబరాలు చేసుకుంటారు. సంక్రాంతి సందడిలో తెలుగులో సంబరాలు జోరు అందుకున్నాయి. ఇళ్ళ ముందు రంగవల్లిలతో కోడిపందాలు ఎడ్ల పందాలు జల్లికట్టు ఆటలతో గ్రామాల్లో పండుగ శోభ ఉట్టిపడుతుంది.సంక్రాంతి పండుగ వేళలో కొన్ని కుటుంబాలలో దుఃఖం మిగిల్చింది.పలు గ్రామాలలో పట్టణాలలో గాలిపటాలు ఎగురవేస్తూ పిల్లలు. పెద్దలు జిల్లాలో పదిమంది వరకు చనిపోయారు. చైనా మాంజల వల్ల. కరెంట్ షాక్కు తలిగి కొందరు ప్రయాణం చేస్తూ కొందరు. కొన్ని కుటుంబాలలో సంక్రాంతి పండుగ విషాదఛాయలు నిలిపింది.



# "ముత్తూట్ మినీ ఫైనాన్స్" అధ్వర్యంలో నృత్య విద్యార్దులకు బ్యాగులు పంపిణీ.

**ఆధ్యాత్మికవేత్త డాక్టర్ కోట సునీల్ కుమార్ స్వామి అధ్వర్యంలో లక్కీ డిప్ విజేతలకు వెండి నాణేలు పంపిణి.**

గూడూరు, వాస్తవ తెలంగాణ :ముత్తూట్ మినీ ఫైనాన్స్ "యెల్లో మ-



ుత్తూట్ కార్నివాల్" లో భాగంగా తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలోని ముత్తూట్ మినీ ఫైనాన్స్ శాఖ ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా ఉత్సవాలను నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా ప్రపంచ స్థాయిలో జరిగిన సాంస్కృతిక నృత్య విభాగంలో అరిగిరి నందిని నృత్య పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిన నృత్య కళాకారులకు ముత్తూట్ మినీ లోగో బ్యాగులను అందజేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ ఆధ్యాత్మిక వేత్త,హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా కోఆర్డినేటర్, వెదురురుపాక శ్రీ విజయ దుర్గా ఉపపీఠం,శ్రీ సాయి సత్సంగ నిలయం వ్యవస్థాపకులు శ్రీ కోట సునీల్ కుమార్ పాల్గొని నృత్య కళాకారులకు బ్యాగులను అందజేశారు. ఈ సందర్భంగా సునీల్ కుమార్ మాట్లాడుతూ ముత్తూట్ మినీ ఫైనాన్స్ సంస్థ నమ్మకమైన కంపెనీల్లో ఒక్కటిగా పేరొందిన సంస్థ గా గుర్తింపు



ఉందన్నారు. సకాలంలో చెల్లింపులు జరపడమే గాకుండా,అతి తక్కువకు వడ్డీ రుణాలు అందిస్తూ,సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ మంచి గుర్తింపు పొందిందన్నారు. ప్లాస్టిక్ నివారణలో భాగంగా చేతి సంచులు,మందుల కవర్లు అందేయడం,మహిళలకు,చిరు వ్యాపారులకు గొడుగుల పంపిణీ, పేద విద్యార్దులకు బ్యాగుల పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. అనంతరం లక్కీ డీప్ ద్వారా ఎంపికైన విజేతలకు వెండి నాణేలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ముత్తూట్ మినీ ఫైనాన్స్ తిరుపతి రీజియన్ ఏరియా మేనేజర్ పి. గోపీనాథ్,శ్రీ శివ లలిత భరత నాట్య కళాక్షేత్రం వ్యవస్థాపకులు పిండి మల్లిక, ముత్తూట్ మినీ ఫైనాన్స్ గూడూరు శాఖ మేనేజర్ ఉడతా శశిధర్,అసిస్టెంట్ మే-నేజర్ మూడి ప్రతాప్,సీనియర్ స్టాఫ్ నాయుడుపేట అనూష,షమీర్,ఖాతాదారులు, ప్రజలు పాల్గొన్నారు.

# పని ఒత్తిడిలో ఆట విడుపు క్రికెట్ పోటీలు రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వరరావు






గూడూరు , వాస్తవ తెలంగాణ: నిత్యం పని ఒత్తిడిలో ట్ఉండే ప్రభుత్వ శాఖల్లో పని చేసే వారికి, పాత్రికేయులకు క్రికెట్ టోర్నమెంట్ ఆటవిడుపుగా ఉంటుందని గూడూరు రెండవ పట్టణ సీఐ వెంకటేశ్వ-రరావు తెలిపారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలలో భాగంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన క్రీడాకారులను పరిచయం చేసుకొని క్రికెట్ ఆడి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేసే ఉద్యోగులు, జర్నలిస్టులు, న్యాయవాదులు, స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు సభ్యులు ఒక వేదిక మీదకి వచ్చి క్రికెట్ టోర్నమెంట్ లో పాల్గొనడం స్ఫూర్తిదాయకంగా ఉందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములకు అతీతంగా క్రీడా స్ఫూర్తి ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రభుత్వ శాఖల ఉద్యోగులు జర్నలిస్టులు లాయర్లు బెస్ట్ ఫ్రెండ్స్ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు రా కదిలిరా భారి బహిరంగ సభను విజయవంతం చేయండి.

గూడూరు, వాస్తవ తెలంగాణ :ఈ నెల 19వ తేదిన వెంకటగిరి నందు జరిగే చంద్రబాబు నాయుడు గ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనిమాజీ శాసన సభ్యుడు పాశిం సునీల్ కుమార్ అధ్యక్షతన పార్టీ కార్యాలయం నందు గూడూరు పట్టణం, రూరల్ మండలం , చిల్లకూరు మండలం నాయకులతో సమావేశం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి నెలబల్లి భాస్కర్ రెడ్డి,పట్టణ, మండల పార్టీ అధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, కొండూరు వెంకటేశ్వర్ల రాజు,ఉచ్చురు వెంకటేశ్వర రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య,రవీంద్ర రెడ్డి,పార్లమెంట్ మహిళా ప్రధాన కార్యదర్శి మట్టం శ్రావణి రెడ్డి,రాఘవ రెడ్డి, సుధ,నాయకులు నిమ్మకాయల నరసింహులు, ముమ్మడి అమరేంద్ర, ఎం . డి.అబ్దుల్ రహీమ్, ఇశ్రాయల్ కుమార్,పిల్లెల శ్రీనివాసులు,బత్తల శ్రీనివాసులు రెడ్డి, మల్లారెడ్డి, అలిహుస్సేన్, ఏసుపాక పెంచలయ్య,పల్లి కోటేశ్వర రావు,మహాజన సైన్యం అధ్యక్షులు చేవూరు సురేంద్ర,యువత బత్తిన



ప్రణీత్ యాదవ్, అల్లం వెంకట సాయి, శ్రీకాంత్, వేముల సునీల్, గుండాల సందీప్, నాయకులు కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా శివ్వంపేట మండలం అల్లీపూర్


శివ్వంపేట వాస్తవ తెలంగాణ న్యూస్:వికసిత్ భారత్ సంకల్ప యాత్ర మండల ఇంచార్జ్ అశోక్ సాదుల ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రభుత్వ అధికారులు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఇందులో భాగంగా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నర్సాపూర్ శాఖ మేనేజర్ నర్సయ్య, అసిస్టెంట్ మేనేజర్ సందీప్ కుమార్ ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన, ప్రధానమంత్రి సురక్ష భీమా యోజన పథకాలకు మండలంలోని ప్రతి గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశ-ారు. అనంతరం మండల ఇన్చార్జ్ అశోక్ సాదుల మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఉ జ్వల యోజన పథకం ద్వారా గ్రామాలలోని ప్రజలకు ఉచిత గ్యాస్ కనెక్షన్ అందించిందని, రైతుల సంక్షేమానికి పీఎం కిసాన్ సమ్మాన్ నిధి ద్వారా రైతులకు చేయ-



ూతనిస్తున్నారని మరియు ప్రధానమంత్రి గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం ద్వారా పేద ప్రజలందరికీ ఉచితంగా రేషన్ బియ్యాన్ని అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. అలాగే వైద్యాధికారులు ప్రధానమంత్రి ఆయుష్మాన్ భారత్ పథకాన్ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ అధికారులు అగ్రిగోన్ ద్వారా రైతులు ఎలా పిచికారి చేయాలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అల్లీపూర్ గ్రామ సర్పంచ్ సుగుణ శ్రీనివాస్, లింగోజిగూడ సర్పంచ్ మెగావత్ రవి, పంచాయతీ కార్యదర్శులు మహిపాల్, ప్రమోద్ కుమార్ గార్లు, ప్రజా ప్రతినిధులు, భారత్ గ్యాస్ ఏజెన్సీ హరికృష్ణ గారు, వైద్యులు లక్ష్మి గారు, సంకల్ప యాత్ర ప్రముఖులు నారాయణ, రమేష్, ఆశా వర్కర్లు అంజలి, నిర్మల అంగన్వాడి శోభ, ఉప సర్పంచ్లు పోచమ్మ, దశ్రూ, వార్డ్ మెంబర్ మల్లయ్య , ఈ కార్యక్రమంలో చింతకాయల కుమార్, సాధు శంకర్, మహేష్, బైకని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు వైసీపీ ఇంచార్జ్ విరుపాక్షిని మర్యాదపూర్వకంగా కలిసిన మూసానపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ నాయుడు.

ఆలూరు జనవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్:- ఆలూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన చిప్పగిరి జెడ్పిటిసి విరుపాక్షిని మూసానపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ నాయుడు అతని అనుచరులు విరుపాక్షి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి పూలమాల శాలువతో ఆయనను నియోజకవర్గ సమన్వయకర్తగా నియమించినందుకు జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ ఆయనను సన్మానించారు. ఈ సందర్భంగా మూసానుపల్లి మాజీ సర్పంచ్ సోమశేఖర్ నాయుడు మాట్లాడుతూ రాబోవు ఎన్నికలలో వైయస్సార్ పార్టీ ఘన విజయం సాధిస్తుంది మీకు మా మద్దతు తప్పకుండా ఉంటుంది మీరు రాబోవు ఎన్నికలలో ఘన విజయం సాధించి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తొలి కానుకగా ఆలూరు నియోజకవర్గం నుండి వైసీపీ అభ్యర్థిని గెలిపించి ఇస్తామని ఆయన అన్నారు. స్పందించిన నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త విరుపాక్షి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరూ నన్ను ఆదరిస్తారనే నమ్మకం నాకుంది నా విజయం వెనక ప్రతి ఒక్క కార్యకర్త హస్తం ఉందని నేను నమ్ముతున్నాను రాబోవు ఎన్నికల్లో నేను విజయం సాధిస్తే నియోజకవర్గ ప్రతి కార్యకర్తకు నేను కృతజ్ఞుడనై ఉంటాను అని ఆయన అన్నారు. కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.






# ఆలూరు లోపొట్టకూటి కోసం ఫుట్ పాత్ పైన పని చేసుకుంటూ జీవనం గడుపుతున్న జంగాల బజారి.

ఆలూరు జనవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్: ఆలూరు పట్టణంలో జంగాల బజారి అనే వ్యక్తి పొట్టకూటి కోసం భార్యాబిడ్డలను పోషించుకోవడానికి పట్టణంలో ఎక్కడ స్థిరంగా ఉండి తన జీవనం చేసుకోవడానికి స్థలం లేకపోవడంతో రోడ్డుపై వాహనం పెట్టుకొని ఆటో సీట్లు మోటార్ సైకిల్ సీట్ కవర్లు కుట్టుకొని జీవనం సాగిస్తున్నారు. ఈ సందర్భంగా వాస్తవ తెలంగాణ పత్రిక విలేఖరి ఆయనతో మాట్లాడగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో ఎక్కడైనా కొంత స్థలం దొరికితే ఆ స్థలంలో ఒక బంకు పెట్టుకుని నా చేతి పని చేసుకుని నా భార్య బిడ్డలను పోషించుకునేందుకు అవకాశం ఉంటుంది అయితే పట్టణంలో ఎక్కడ స్థలం లేకపోవడంతో ఈ రోడ్డుపై ఈ అద్దెవాహనంలో ముడి సరుకు పెట్టుకొని సీట్ కవర్లు బ్యాగులు వంటివి కుట్టుకొని జీవనం సాగిస్తున్నానన్నారు మాలాంటి వారిని గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సహాయం చేసి ఆదుకుంటే మా బీద బ్రతుకులు బాగుపడతాయి లేకుంటే మా జీవితమే సంచార జీవితం అవుతుందని ఆయన తన బాధను వ్యక్తం చేశారు. ఇకనైనా ప్రభుత్వం మాలాంటి వారిని గుర్తించి ఆర్థిక సహాయం చేసే ఆదుకోవాలని మేము స్థిరంగా ఒక దగ్గర పని చేసుకుని బతకడానికి బంకు ఏర్పాటు చేసుకోవడానికి స్థలం చూపించి మమ్మల్ని



ఆదుకోవాలని ఆయన ప్రభుత్వానికి గ్రామపంచాయతీ పెద్దలకు

# రైతుల ఇంట కాంతులను నింపే పండుగ కనుమ.

నెల్లూరు, వాస్తవ తెలంగాణ : బాలాజీనగర్ మస్జిద్ సెంటర్ లో ముగ్గులపోటీల విజేతలకు బహుమతులు అందజేసిన మాజీ మంత్రి - గత 18 ఏళ్లుగా షమీమ్ ఆధ్వర్యంలో సంక్రాంతి ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయం - ప్రజలంతా ఐకమత్యంగా అన్నీరకాల పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చిన మాజీ మంత్రి నారాయణ తెలుగు సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండుగను కులమతాలకతీతంగా నిర్వహించుకోవడం అభినందనీయమని మాజీ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సంక్రాంతి వేడుకల్లో భాగంగా కనుమ పండుగ రోజు నెల్లూరు నగర నియోజకవర్గ పరిధిలోని 15వ డివిజన్ బాలాజీనగర్ మసీద్ సెంటర్ వద్ద టిడిపి సీనియర్ మహిళా నేత షమీమ్ ఆధ్వర్యంలో ముగ్గులపోటీ, బహుమతుల అందజేత కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. ఇందుకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన మాజీ మంత్రి పొంగూరు నారాయణకు స్థానిక ప్రజలు, టీడీపీ శ్రేణులు ఘనస్వాగతం పలికారు. రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి, స్థానిక డివిజన్ నాయకులతో కలిసి మహిళలు చూడచక్కనైన ముగ్గులను ఆయన వీక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పొంగూరు నారాయణ మాట్లాడుతూ సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని గత 18 సంవత్సరాల నుంచి ముగ్గుల పోటీలను నిర్వహిస్తున్న టిడిపి



సీనియర్ మహిళా నేత షమీమ్‌ను అభినందించారు. కులమతాలకతీతంగా ఈ ప్రాంతంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించుకుంటున్న స్థానికులను కొనియాడారు. అన్ని పండుగను ఇలాగే ఐకమత్యంగా చేసుకోవాలని సూచించారు. రైతులకు ముఖ్యమైన పండుగ కనుమ అన్నారు. రైతుల ఇంటా కాంతులను నింపే పండుగ కనుమ అని చెప్పారు. అందరికీ సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టీడీపీ ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి, డివిజన్ టీడీపీ నాయకులు 15 డివిజన్ అధ్యక్షుడు కేపీ చౌదరి, ఇన్చార్జి కమ్మ కళ్యాణి, మాజీ కార్పొరేటర్ అంచూరు శ్రీనివాసులు, జానకి, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం నూతన క్యాలెండర్ ను ఆవిష్కరించిన ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్ రెడ్డి

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్):సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయ-ణఖేడ్ పట్టణం పరిధిలో ఎమ్మెల్యే స్వగృహంలో సోమవారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో జిల్లా కమిటీ రూపొందించిన 2024 నూతన సంవత్సర క్యాలెండర్ ను నారాయణఖేడ్ నియోజకవర్గం శా-సనసభ్యులు డాక్టర్ పి సంజీవ్ రెడ్డి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతలం తెలంగాణ రాష్ట్ర కల్లుగీత కార్మిక సంఘం సభ్యులు ఎమ్మెల్యే డాక్టర్ పి సంజీవ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశ-ేఖర్ రెడ్డి,సుధాకర్ రెడ్డి వారికి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ యంపిపి మాణిక్ గౌడ్, గౌడ సంఘం నాయకులు అశోక్ గౌడ్,రాంచెందర్ గౌడ్,విఠల్ దాస్ గౌడ్,కల్లుగీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు అంజా గౌడ్,ఖేడ్ డివిజన్ గౌరవ అధ్యక్షులు నర్సింహా గౌడ్,మనూర్ మండల అధ్యక్షులు ఈడ్గి శ్రీనివాస్ గౌడ్,ట్రావెల్స్ యూనియన్ అధ్యక్షుడు రాజు గౌడ్,నాయకులు డా. బాలా




గౌడ్,శ్రీనివాస్ గౌడ్,అనిల్ గౌడ్,భూమా గౌడ్,రామా గౌడ్,శ్రీనివాస్ గౌడ్,లక్ష్మన్ గౌడ్,అశోక్ గౌడ్,కృష్ణ గౌడ్,ప్రవీణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# 14వ రాష్ట్ర స్థాయి ఎడ్ల బల ప్రదర్శన



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ : స్థానిక అలపర్తి ఎన్క్లేవ్ మచ్చ వారి పాలెం రోడ్డు లో సంక్రాంతి సంబరాలు సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ గుంటూరు జిల్లా అన్నం సతీష్ ప్రభాకర్ ఆధ్వర్యంలో 14 రాష్ట్ర స్థాయి ఎడ్ల బలప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో 21 ఎడ్ల. జతలు పాల్గొన్నాయి. ఈ ప్రదర్శనను అన్నం సతీష్ మాజీ ఎమ్మెల్సీ ప్రారంభించారు. మొదటి బహుమతి విజేతలు: కుంచాల వేద లతా రెడ్డి పగడం వారి పాలెం చెరుకుపల్లి మండలంరూ. 30,000లు, రెండవ బహుమతి మరుప్రోలు చెన్నకేశవరెడ్డి, పోతురాజు కొత్తపాలెం బాపట్ల మండలం, రూ. 25,000లు, మూడవ బహుమతి గొర్ల యశ్వంత్, బోయినవారిపాలెం, రూ. 20,000లు, విజేతలకునగదు అందజేశారు. కాపు సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## యువకులకు క్రికెట్ కిట్లు పంపిణీ చేసిన కనకం నాగయ్య

జనవరి 16 కూసుమంచి వాస్తవ తెలంగాణ: జుజ్జులరావు పేట గ్రామంలో %జూంతీ% చారిటబుల్ ట్రస్ట్ ద్వారా వచ్చిన క్రికెట్ కిట్లను జుజ్జులరావుపేట గ్రామ అధ్యక్షుడు కనతాల నాగయ్య ఆధ్వర్యంలో యు-ంవకులకు పంచడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో నాగాండ్ల నరసింహారావు కైరం కొండ వెంకటేశ్వర్లు కంచర్ల జీవన్ రెడ్డి కొల్లకొండ పున్నయ్య పడిశాల మైసయ్య జిల్లపల్లి ఉప్పయ్య పడిశాల కొండలు పురం ఉప్పయ్య కోలకొండ మైసయ్య శేఖర్ రెడ్డి అచ్యుతరావు పడిశాలవినయ్ శ్రీరాముల సతీష్ తదితరులు పాల్గొన్నారు...



## నకిరేకంటి నర్సింహా కు బిఎస్పి ఘన నివాళి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన నకిరేకంటి నర్సింహా అనారోగ్యంతో తుదిశ్వాశ విడిచారు.వారి బౌతికయానికి బిఎస్పి నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని పూలమాల వేసి నివాళు లర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం అంతిమ యా-త్రలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ చేరికల కమిటీ కన్వీనర్ మునుగోటి సత్తయ్య, మండల ఉపాధక్షులు గుని రాజు,గిరి, గ్రామ, మండల బి ఎస్ పి నాయకులు కార్యకర్తలు తదితరులు



## వాలీబాల్ పోటీలను ప్రారంభించిన వైస్ ఎంపిపి నాగటి ఉపేందర్

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలం నీర్నేముల గ్రామంలో సంక్రాంతి సందర్భంగా కీర్తి శేషులు నోముల ఇస్తారి జ్ఞాపకార్థం గ్రామ 6వ వార్డు సభ్యులు నోముల ధనమ్మ యాదగిరి సహకారంతో నిర్వహిస్తున్న గ్రామీణ స్థాయి క్రీడోత్సవాలలో భాగంగా మంగళవారం వాలీబాల్ పోటీలను వారి కుటుంబ సభ్యులు వార్డు సభ్యులతో కలిసి రామన్నపేట మండల వైస్ ఎంపిపి నాగటి ఉ పేందర్ ప్రారంభించి మాట్లాడారు క్రీడలు యువతలో మానసిక,శారీరక ఉల్లాసానికి ఎంతగానో ఉపయోగ పడతాయని గ్రామీణ ప్రాంతంలోని యువతలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీయడానికి క్రీడలు దోహదపడుతాయని ప్రభుత్వాలు క్రీడాకారులకు తగిన శిక్షణలు ఇచ్చి,బడ్జెట్ కేటాయింపుల్లో ప్రాధాన్యత పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు చల్లమల్ల గోవర్ధన్,సుర్వి సతీష్, గ్రామ-యువకులు చిప్పలపల్లి రామచంద్రం,సుర్వి రమేష్, ఆవుల శ్రీదర్, జెట్టి శివ ప్రసాద్, సుర్వి శివ, నోముల తరుణ్, గణేష్,బత్తిని ఉపేందర్,



ఆవుల మల్లేష్, దాసరి శ్రవణ్, నాగటి మహేష్, చినపాక రాంబాబు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా కేంద్ర మాజీ మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ కేంద్రం మంత్రి సూదిని జైపాల్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు గంగుల రాజిరెడ్డి,పట్టణ అధ్యక్షుడు ఎండి జమిరోద్దిన్,మాజీ సర్పంచ్ అకవరపు మధుబాబు, గొూదాసు పృధ్వీరాజ్, ఎండి అక్రం,ఎండి నాసర్,కునురు కృష్ణ, ఎర్ర శేఖర్, కేశవదాసు వెంకటేష్,బర్ల స్వామి, లవణం సాయి, మెటే క్రాంతి, నోముల ప్రవీణ్, ఎటేల్లి పరమేష్, చెరుకు మహేష్, అజార్, రిజ్వన్,గురుకు శివ, వీరమల్ల శ్రీనివాస్,నరసింహ, తదితరులు పాల్గొన్నారు.



## ఖేడ్ ప్రాంతానికి ఆర్టీసీ ప్రయాణికులకు విజ్ఞప్తి

**ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య**

సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ జనవరి 16 వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో నారాయణఖేడ్ పట్టణం పరిధిలో ఆర్టీసీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ.... నారాయణఖేడ్ చుట్టుపక్కల ప్రాంత ప్రయాణికులకు శుభవార్త నారాయణఖేడ్ రాజీవ్ చౌక్ లో బస్సులు మలపడానికి గాని ప్రయాణికులకు చాలా ఇబ్బందికరంగా మారింది నడిరోడ్ల మీద. తోపుడు బండ్లు బండ్లు పెట్టడం తుఫాన్లు పెట్టడం ప్రయాణీలకు నిల్చడానికి బస్టాండు లేక చాలా ఇబ్బంది కలుగుతుంది. నడిరోడ్డుపై ప్రయాణికులు నిలుచుంటున్నారు ఈ చిన్నరోడ్డు. స్థానంలోనే డివైడర్ కూడా ఏర్పాటు చేసినందుకు చాలా ఇబ్బందికరంగా మారింది అలాగే ప్రమాదాలు జరిగే ఆస్కారం కూడా. ఉంది డ్రైవర్లు కండక్టర్లు చాలా ఇబ్బందికరంగా మారిందని. వాపోతున్నారు అందుకు 17.01 2024 నుండి మంగళపేట బస్టాండ్ నుండి బస్సులు తింపాలని నిర్ణయించుకున్నామని. ఆర్టీసీ వారునిర్ణయించుకున్నారు.అందుకు ప్రయాణికులు అందరూ సహకరించాలని మంగళ పేట్ బస్టాండ్ వచ్చి బస్సు ఎక్కాలని ఆర్టీసీ వారికి సహకరించాలని డిఎం ఒక మల్లేషయ్య గారి కోరారు. అలాగే ప్రయాణికులకు మూ-త్రశాలు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. మంగళ పేట్ బస్టాండ్ లో అన్ని సౌకర్యం ఉన్నందుకు అక్కడినుంచి నడపాలి అని ఖేఢ్ ఆర్టీసీ డిపో మేనేజర్ మల్లేషయ్య పేర్కొన్నారు.



## నేడు జిల్లాలో గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పర్యటన జయప్రదం చేయండి

కూసుమంచి వాస్తవ తెలంగాణ: నేడు జిల్లాలో మంత్రి పొంగులేటి పర్యటన తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం జిల్లాలో బుధవారం పర్యటించనున్నారు. ఈ మేరకు మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి మంగళవారం ఓ ప్రకటన విడుదల చేశారు. పర్యటనలో భాగంగా ఉదయం పదకొండు గంటలకు నేలకొండపల్లి మండలంలోని బోదులబండ, నేలకొండపల్లి గ్రామాల్లో, మధ్యాహ్నం పన్నెండు గంటలకు కూసుమంచి మండల కేంద్రంలో, ఒంటిగంటకు తిరుమలాయపాలెం మండలంలోని బచ్చోడు, పాతర్లపాడు, జింకలగూడెం గ్రామాల్లో, మధ్యాహ్నం మూడు గంటలకు ఖమ్మం రూరల్ మండలంలోని చింతపల్లి గ్రామంలో, మూడున్నర గంటలకు ఖమ్మం నగరంలోని రాపర్తినగర్ ప్రాంతాల్లో పర్యటిస్తారని పేర్కొన్నారు. ఆయా ప్రాంతాల్లో జరిగే పలు వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదిస్తారని తెలిపారు. అదేవిధంగా ఇటీవల చనిపోయిన పలువురు వ్యక్తుల కుటుంబాలను పరామర్శించి ఓదారు-స్తారని పేర్కొన్నారు. అనంతరం సాయంత్రం నాలుగు గంటల నుంచి ఆరు గంటల వరకు ఖమ్మంలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు, అభిమానులకు అందుబాటులో ఉంటారని దయాకర్ రెడ్డి తెలిపారు.



## రౌండ్ టేబుల్ సమావేశం స్థానిక ఎన్జీవో హోంలో




బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ :జన విజ్ఞాన వేదిక - కే.జీ.బేసిన్ గ్యాస్ - పోరాట కమిటీ, రైతు సంఘం, ఇతర ప్రజా సంఘాలు సంయుక్త ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం మంగళవారం జరిగింది. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు కోటా వెంకటేశ్వర్ రెడ్డి అధ్యక్షతన, డాక్టర్ కొల్లా రాజమోహన్ కే. జి. బేసిన్ గ్యాస్ పోరాట కమిటీ - రాష్ట్ర కన్వీనర్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ ఇటీవలే కే.జీ.బేసిన్ (కృష్ణ గోదావరి - బేసిన్ ) బంగాళాఖాతం సమీపంలో ఆయిల్ గ్యాస్ నిక్షేపాలు ఆంధ్రుల సొత్తు - రాజ్యాంగ హక్కు అన్నారు. 12వ ఆర్థిక సంఘం సిఫార్సులను అనుసరించి 50% కే.జీ. బేసిన్ నిక్షేప లాభాలు ఆంధ్రులకు చెందాలి ఈ విషయమై ప్రజల్లో పెద్ద ఎత్తున చైతన్యం పెరగాలి అన్నారు. కోట వెంకటేశ్వర రెడ్డి (జె వి వి) మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికార ప్రతిపక్ష పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోలో ఈ అంశాలను చేర్చాలి,కేంద్ర ప్రభుత్వాన్ని కదిలించే విధంగా ప్రజల్లో చర్చ పెరగాలన్నారు. ఇటీవలే కేజీ బేసిన్ ముడిచమురు గ్యాస్ నిక్షేపాల నుండి ఉత్పత్తిని ప్రారంభించడం కేంద్ర ప్రధాని మోదీ, పెట్రోలియం శాఖామంత్రి హరిదీప్ సింగ్ హర్షం వ్యక్తం చేయడం విధితమే, మన రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు ఈ విషయంపై మాట్లాడాలి, రానున్న ఎన్నికలు అందుకు సరైన సమయం అని పెద్ద స్థాయిలో మరో సదస్సు జరపాలని నిర్ణయించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్నవారు (వివిధ సంఘాలు) గోరంట్ల శాంతారామ్ విశ్రాంత అధ్యాపకులు ఆర్ట్స్ కాలేజ్, డాక్టర్ పి సి. సాయిబాబు ఫారం ఫర్ బెటర్ బాపట్ల, కరణం రవీంద్రబాబు హేతువాద సంఘం, తోట. రామాంజనేయులు అడ్వకేట్, జీవి. వెంకటేశ్వర్లు, బి. తిరుమలరెడ్డి సిఐటియు కార్యదర్శి, డివి.రమణయ్య, రైతు సంఘం, ఆసోది శంకర్, సుభానితదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందించిన పూస బాలకిషన్



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలంలోని తుమ్మలగూడెం గ్రామానికి చెందిన పల్లపు దేవేందర్ ఇటీవల అకాల మరణం చెందారు. మృతిని కుటుంబాన్ని కాంగ్రెస్ జిల్లా నాయకులు పూస బాలకృష్ణ పరామర్శించి పదివేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఆయన వెంట గ్రామ ఉపసర్పంచ్,టెలికాం బోర్డు డైరెక్టర్ గర్ధాస్ సురేష్, గ్రామశాఖ అధ్యక్షులు సింగనబోయిన గణేష్, పెద్దగోని వెంకటేశం, పబ్బు మచెందర్, మందడి గోపాల్ రెడ్డి, పలుగుల మల్లేష్, ఉల్లే కృష్ణ, పుట్టల నరసింహ, పగుడా భారత్, నరేష్,సాయి, సందీప్, తదితరులు పాల్గొన్నారు

## చింతలబైలు గిరిజన కాలనీలో సంక్రాంతి సంబరాలు, దుప్పట్లు పంపిణీ

పీలేరు, వాస్తవ తెలంగాణ : పీలేరు, జనవరి 16: స్థానిక మండలం,





చింతలబైలు గిరిజన కాలనీలో ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు మరియు గిరిజన యానాదులకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా పై సంఘ రాష్ట్ర అధ్యక్షులు పులి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ గిరిజన యానాది సేవా సంఘం యానాది బ్రతుకుల్లో వెలుగు నింపడానికి తన వంతు కృషి చేస్తుందని అన్నారు. స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తి కావస్తున్నప్పటికీ గిరిజన యానాది బ్రతుకులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే ఉందని, ప్రభుత్వ పథకాలకు కూడా అందనంత దూరంలో వారు ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గిరిజన యానాది కాలనీలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడమైనది. అందులో భాగంగా గిరిజన కాలనీ వాసులకు ఆటల పోటీలు నిర్వహించడమైనది. అనంతరం గిరిజన యానాది నాయకుల చేతులమీదుగా అటవీ ప్రాంతంలో నివసిస్తున్న 30 గిరిజన యానాది కుటుంబాలకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగిందని. పై కార్యక్రమంలో రాష్ట్ర కార్యనిర్వాహక మహిళా అధ్యక్షురాలు సావిత్రమ్మ, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు మరియు మీడియా సమన్వయకర్త జానం గంగిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుమలశెట్టి రమణ, సుశీల దంపతులు, జానం సుజాత, గానుగపెంట జయచంద్ర, పులి మల్లేశ్వరి, తిరుపతి బర్డ్ హాస్పిటల్ టెక్నీషియన్ ఎస్.నాగరాజు, గడ్డం రవి, మహేష్, కల్లూరి విశ్వనాథ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

## నిదానపల్లి లో కుక్కల బెడద తీరేది ఎన్నడో?



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :రామన్నపేట మండలంలోని నిదానపల్లి గ్రామంలో వీధి కుక్కల బెడద అధికమైంది. కుక్కలు గుంపులు, గుంపులుగా స్వైరవిహారం చేస్తున్నా అధికారులు మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు వాపోతున్నారు. దీంతో గ్రామంలో రాకపోకలు సాగించాలంటేనే ప్రజలు భయాభ్రాంతులకు గురవుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వీటికి శాశ్వత పరిష్కారం చూపాలని ప్రజలు కోరుకుంటున్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028